# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 134 గుంటూరు, శనివారం 24- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-







# సత్తెనపల్లిలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు - కన్నా లక్ష్మీనారాయణ.






**సత్తెనపల్లి జనవరి 23 క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్.రవి కాంత్** యువగళంతో నవ శకానికి నాంది పలికి ఆంధ్రప్రదేశ్ ఐటీ మరియు ఉన్నత విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి గతమెన్నడు చూడని సంస్కరణలు చేస్తూ విద్యాశాఖలో దశా,దిశను మారుస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గట్టి పునాదులు వేస్తున్న సరస్వతి పుత్రుడు,ఐటీ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసమే జన్మించిన కారణజన్ములు నారా లోకేష్ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా సత్తెనపల్లి పట్నంలోని పరివర్తన హైస్కూల్ నందు శుక్రవారం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ,తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు విద్యార్థులకు దుప్పట్లు,బుక్స్, పెన్నులు,పెన్సిల్ పంపిణీ చేశారు. ముందుగా కన్నా లక్ష్మీనారాయణ తెదేపా కార్యాలయం నందు భారీ కేక్ కటింగ్ చేసి లోకేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు . అనంతరం నరసరావుపేట రోడ్డు లోని సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నందు రక్తదాన శిబిరం, మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, , సత్తెనపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, గ్రామ నాయకులు, పట్టణ కమిటీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు జనసేన నాయకులు మహిళా కార్యకర్తలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్త కరిముల్లా కు మెసేజ్ చేసిన లోకేష్




**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**


మణికేశ్వరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త షేక్ కరిముల్లా శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేరును భూమిపై చెక్కి నిప్పుతో వెలుగుల మధ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేపథ్యంలో మంత్రి లోకేష్ కరీముల్లాకు నా పుట్టిన రోజును పండగలా చేసావ్ అంటూ వాట్సప్ లో వ్యక్తిగతంగా మెసేజ్ చేశారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ సాధారణ కార్యకర్త అయిన తనకు లోకేష్ వ్యక్తిగతంగా మెసేజ్ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యకర్తల సంక్షేమమే లోకేష్ సంకల్పమని కరీముల్లా చెప్పారు.







# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఒంగోలు, జనవరి 23 :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆ పార్టీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు పట్టణాలు, మండల కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో కేక్ కటింగ్‌లతోపాటు రక్తదాన శిబిరాలను నిర్వహించారు. సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు. కొండపిలో జరిగిన వేడుకల్లో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని కేక్ కట్ చేశారు. పెద్దసంఖ్యలో పార్టీశ్రేణులు పాల్గొన్నాయి. ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. నగరంలోని మంగమూరురోడ్డులో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ కార్యాలయంలో జరిగిన లోకేష్ జన్మదిన వేడుకల్లో నియోజకవర్గ ముఖ్యనేతల సమక్షంలో బీఎన్ కేక్ కట్ చేశారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కడి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. దర్శి మండలం తూర్పువెంకటాపురం, దర్శి పట్టణాల్లో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా మారిన చల్లారెడ్డిపాలెం రహదారి!నినివేటపాలెం

**క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** సతీష్ నిదేశాయిపేట నుంచి చల్లారెడ్డిపాలెం వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారింది. ముళ్ళ దారి పొడవునా దట్టంగా ముళ్ళ చెట్లు ఉండటంతో రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు కూడా లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ముళ్ళ చెట్లను తొలగించాలని వారు కోరుచున్నారు.

## శ్రీ నర్రా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు




**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ వద్ద టిడిపి సీనియర్ నాయకులు యువ నాయకులు రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నరా లోకేష్ గారికి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన కాంద్రు కాశయ్య గారు క్రోసూరు మండల టిడిపి అధ్యక్షులు షేక్ మొగల్ జాన్ గారు ఏపూరి నాగేశ్వరావు గారు అనుమల వెంకటరామిరెడ్డి మన్ను శ్రీనివాసరావు గారు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుద్దుల యోహాను కొమ్మినేని సతీష్ బాబు బండారు మైసూర్ బాబు షేక్ భాష చిలక రవి నల్లజాల కోటి మల్లాల రామాంజనేయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రజా దర్బార్ నిర్వహణ



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలతో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు లు పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 65 అర్జీలు వచ్చినట్లు వారు చెప్పారు. అర్జీలను ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో అధికారులకు పంపించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, జనసేన నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఇంజనీర్ కళాశాల వినూత అవగాహన కార్యక్రమం





**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 23 రిపోర్టర్ సి. రాము :** రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వారు వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డు రవాణా సంస్థ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గుత్తి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొని వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహన డ్రైవర్‌కు ఒక గులాబీ పువ్వును అందజేస్తూ సీటు బెల్ట్ వినియోగం, ఓవర్ స్పీడ్ ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ దుష్ప్రభావాలు, రోడ్డు సిగ్నల్స్ పాటించాల్సిన అవసరం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజబాబు,మనోహర్ రెడ్డి, ఏ ఎంవీఐ లహరి మరియు వారి సిబ్బంది మాట్లాడుతూ, చిన్న జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని, ప్రతి పౌరుడు రోడ్డు భద్రతపై బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గేట్స్ కరెస్పాండెంట్ పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీమతి శ్రీవాణి, ఎండి రఘునాథ రెడ్డి, ఏవో ఇంతియాజ్ బాషా, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సాయినాథ్ రెడ్డితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఒంగోలులో అంబరాన్నంటిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఎంపీ మాగంటి శ్రీనివాసరావు లో పాల్గొని కార్యకర్తలు, నాయకులు ఏర్పాటుచేసిన భారీ పుట్టినరోజు కేకును వారు కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నారా లోకేష్ చేసిన పాదయాత్ర నాంది పలికిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ల సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరిగెడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. లోకేష్ లాంటి యువ నాయకుడు సారధ్యంలో తాము పని చేయటం సంతోషంగా ఉందని ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి చెప్పారు. టిడిపి గెలుపు కోసం నారా లోకేష్ ఒక కార్యకర్తల పని చేశాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## యువనేత నారాలోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దవడుగూరు, పార్టీ శ్రేణులు.!!

**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 23 రిపోర్టర్ సి. రాము :**అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, టిడిపి పార్టీ కార్యాలయం నందు యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించి యువ నేత నారా లోకేష్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ యువనేత ప్రజలకు చైతన్యం కలిగించి యువతకు భరోసా ఇచ్చి నాటి దుర్మార్గపు పాలన అంతముందించిన యువతేజ అని తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆశాకిరణం మంత్రిగా ఉన్నత కార్యక్రమా లు నాంది పలుకుతూ కార్యకర్తలకు భరోసానిచ్చిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో అవులంపల్లి కేశవరెడ్డి, ఆరికటిక చైర్మన్ హరికృష్ణ రావు, శివ, లక్ష్మీనారాయణ, మేడమాకులపల్లి కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి , ఈ సి రెడ్డి, ఇష్ప, శేష, ఈశ్వరయ్య, చిరంజీవి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** చిలకలూరిపేటలో జరిగిన ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం నూతన కార్యవర్గ



ప్రమాణస్వీకారం కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు తో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# నూకేశ్వర రావు వర్ధంతి సంతాప సభ అన్నదానం



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 23** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం తాతానగరం కు చెందిన పంపన బోయిన వీరబ్బాయి అల్లుడు మొల్లి నూకేశ్వర రావు వర్ధంతి సందర్భంగా అయన భార్య మొల్లి వెంకట లక్ష్మి బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఆకలి తీరిన వృద్ధులు అన్నదాత సుఖీభవ అని నూకేశ్వర రావు ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యాలయంలో స్వర్గీయ నూకేశ్వర రావు సంతాప సభ నిర్వహించి అయనకు నివాళులు అర్పించారు.

ముందుగా అయన చిత్ర పటంకు అయన భార్య వెంకట లక్ష్మి పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నూకేశ్వర రావు ప్రతీ వర్ధంతికి వారి భార్య ఇక్కడ అన్నదానం నిర్వహించి అయనను గుర్తుచేసుకొంటూ ఉంటారని, భర్త పై ఆమె ప్రేమ వెలకట్టలేనిది అని అన్నారు. అయన జ్ఞాపకార్ధం ఎందరికో ఆకలి తీరుస్తున్న అయన భార్య కు కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభ లో స్వర్గీయ నూకేశ్వర రావు ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి గతి ఘటించి కృష్ణా రెడ్డి నివాళులు అర్పించారు.

# బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు తో పాటు పలువురు యువత పాల్గొని ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర కూటమి అధికారంలోకి రావడానికి విజయ విజయ విజయ విజయ డంకా మోగించిందని అన్నారు. ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో లోకేష్ నాయకత్వంలో తామంతా పనిచేయటం సంతోషంగా ఉందని బాలకృష్ణ చెప్పారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు నరేంద్ర, టౌన్ యువత అధ్యక్షులు వంశీ, వేటపాలెం మండల యువత అధ్యక్షులు నాగు తదితరులు పాల్గొన్నారు.


# కొమ్మలపాటి శ్రీధర్ కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు పలువురు నేతలు తెలిపారు

# చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** శుక్రవారం దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకుని ఉండవల్లి నివాసానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిశారు ఏ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# గంగారావు ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు







**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నియోజకవర్గంలోని బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజా గంగారావు ఆధ్వర్యంలో శుక్రవారం నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ మరెన్నో పుట్టినరోజులు లోకేష్ అన్న జరుపుకోవాలని భవిష్యత్తులో పెద్ద పదవులు అలంకరించాలని ఆయన కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు గంగారావు ముందుగా కేక్ కట్ చేసి లోకేష్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం గంగారావు ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు

# కోటయ్య ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** నారా లోకేష్ 43వ జన్మదిన సందర్భంగా సత్తనపల్లి పరివర్తనలో చెవిటి మూగ మానసిక వికలాంగులకు ఉదయం అల్పాహారం ఫ్రూట్స్ పంపిణీ చేసిన పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధి అచ్చంపేట మండల నాయకులు వెనిగండ్ల కోటయ్య ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం క్రోసూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాయుడి సాంబశివుడు మాజీ ఎంపిటిసి సందిపోగు స్వామియేలు క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాసరావు టౌన్ పార్టీ అధ్యక్షులు సందేపోగు గాంధీ మండల సేవక్ కోట చంటి కొమ్మవరపు దెబ్బయ్య కంభంపాటి కిరణ్ సందెపోగు .

# గోదావరి పుష్కరాలు 2027: ఏపీ సర్కార్ భారీ కసరత్తు.

**జనవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 2027 జూన్ 26 నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమంత్రి హోదాలో వరుసగా మూడోసారి గోదావరి పుష్కరాలను నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ఆయన ఈ సందర్భంగా భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

పుష్కరాల నాటికి ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం అధికారులను ఆదేశించడం ఇక్కడ గమనార్హం. పోలవరం జలాశయం నిండిన తర్వాత గోదావరి పరవళ్లను చూస్తూ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ భారీ ఉత్సవం కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగానికి మరియు అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవాలని ప్రభుత్వం భావిస్తోంది. నీటి లభ్యతను పర్యవేక్షిస్తూనే, ఘాట్ల వద్ద భద్రతకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

ఈ వేడుకల కోసం ప్రధానంగా ఆరు జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పన జరగనుంది. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఘాట్ల నిర్మాణం, రోడ్ల మరమ్మతులు, తాగునీరు మరియు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని పుణ్యక్షేత్రాలను



సుందరీకరించాలని, భక్తుల రద్దీని తట్టుకునేలా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. జిల్లాల వారీగా ప్రత్యేక కమిటీలను వేసి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నారు.

రాబోయే 2027 పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేస్తోంది. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, జనసమూహ నియంత్రణ విషయంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని సీఎం సూచించారు. దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం మరచిపోలేని రీతిలో ఉండాలని, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా విద్యుత్ దీప అలంకరణలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## లోకేశ్ చొరవతో ఐటీ రంగంలో పెట్టుబడులు





### పెదకూరపాడు లో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీలో ఐటీరంగంలో పెట్టుబడులు వరదలా వస్తున్నాయని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్యలు అన్నారు.. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో నారా లోకేశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్దకూరపాడులో తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో కేక్ ను కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విద్యారంగంలో నారా లోకేశ్ విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్నారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న నాయకుడు లోకేశ్ అని కొనియాడారు. కార్యక్రమంలో నేతలు గల్లా బాబురావు, అంద్ర ప్రసాద్, మద్దినేని వెంకట సత్యనారాయణ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, పెదకూరపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ నాగరాజు, గ్రామపార్టీ అధ్యక్షులు చెన్నుపాటి బుల్లిబాబు, ఇంకా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ



హనుమంతునిపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి హాజీపురం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. మెనూ ప్రకారం ఆహార అందిస్తున్నారా లేదా, ఆహారం రుచిగా ఉంటుందా లేదా అని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి వారికి అందిస్తున్న మెరుగైన విద్యను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని వండించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి పరంగా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తిరుపతి రెడ్డి తెలియజేశారు.

## టీటీడీ ట్రస్టులకు రూ.2.50 కోట్ల విరాళం అందించిన పి.ఎల్.రాజు కన్‌స్ట్రక్షన్

జనవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్): హైదరాబాద్‌కు చెందిన పి.ఎల్.రాజు కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం టీటీడీలోని వివిధ ట్రస్టులకు రూ. 2.50 కోట్ల విరాళం అందించింది. శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ. 75 లక్షలు, విద్యాదాన ట్రస్టుకు రూ. 75 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ. 50 లక్షలు, అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 25 లక్షలు, గో సంరక్షణ ట్రస్టుకు రూ. 25 లక్షలు చొప్పున విరాళాలు అందాయి. సంస్థ ప్రతినిధి రాజ గోపాల రాజు ఈ డీడీలను టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి రంగనాయకుల మండపంలో అందజేశారు.



## ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ గా ఎంపికైన ఆర్ కె .కంబగిరి స్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

క్రైమ్ కౌంటర్ న్యూస్ : కొలిమిగుండ్ల నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల ఐహెచ్ ఆర్ ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ గా ఆర్ కె.కంబగిరి స్వామి నూతనంగా ఎంపికైన సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఎండిపీఎస్ నాయకులు మర్యాదపూర్వకము కలిసి ఆర్ కె .కంబగిరి స్వామి గారికి మ నాగరాజు మాదిగ మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ ఏం డి పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర మాదిగ గారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ ధ్యేయంగా సామాన్య ప్రజలకు భారత దేశ పౌరులకు భారత రాజ్యాంగంలోని చట్టాలను అవగాహన కల్పిస్తూ సకాలంలో అందరికీ న్యాయం చేస్తూ సోషల్ సర్వీస్ చేస్తున్న కంబగిరి స్వామి గారు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని వారికి అభినందనలు తెలిపారు




## లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన అచ్చంపేట నాయకులు





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు 43వ జన్మదినోత్సవ వేడుకలను పండుగలాగా అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేటలోని ఆంజనేయ స్వామి వారి విగ్రహం సెంటర్లో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆస్పత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు మండలంలోని అన్ని గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో ఒప్పిచర్ల విద్యార్థులు ప్రథమ స్థానం



క్రైం కౌంటర్ కారంపూడి జాతీయ ఓటర్స్ దినోత్సవం జనవరి 25 సందర్భంగా గత రెండు రోజుల నుండి మండల, నియోజకవర్గం మరియు జిల్లా స్థాయి వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం జిల్లా స్థాయి పోటీలు నరసరావుపేట లోని శంకరబారతి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించగా ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుచున్న చిరుమామిళ్ల సాయి లక్ష్మి శరణ్య వ్యాసరచన లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం మరియు క్విజ్ పోటీల్లో 8వ తరగతి చదువుచున్న మొగిలి మణికంఠ, పాశం శివ కోటయ్య, షేక్ ఇస్మాయిల్ లు తృతీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరిబాబు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు

## రాయలసీమకు జలకళ: హంద్రీనీవా ప్రాజెక్టులో సరికొత్త రికార్డు..



జనవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ముప్పై ఏళ్ల రాయలసీమ కలలను సాకారం చేస్తూ హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా రికార్డు స్థాయిలో నీటిని విడుదల చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత 190 రోజుల్లోనే ఏకంగా 40 టీఎంసీల నీటిని సీమ గడ్డకు చేర్చి కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన చొరవ, పట్టుదల మరువలేనివని మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కొనియాడారు. నీటి విడుదలలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వేగంగా పనులు పూర్తి చేయడంపై వారు సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ భారీ విజయం వెనుక ఇంజనీరింగ్ అద్భుతం దాగి ఉందని మంత్రులు వివరించారు. 2014-19 మధ్య కాలంలో కేవలం 6 పంపులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే ఆ సంఖ్యను 12 పంపుల గరిష్ట సామర్థ్యానికి పెంచడం విశేషం. పంపుల సామర్థ్యం రెట్టింపు కావడంతో నీటి ప్రవాహం గణనీయంగా పెరిగిందని, దీనివల్ల కరువు పీడిత ప్రాంతాలకు సకాలంలో సాగునీరు, తాగునీరు అందుతోందని వారు స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే అసాధ్యం అనుకున్న పనులను కూడా సుసాధ్యం చేయవచ్చని ఈ ప్రాజెక్టు నిరూపించిందని వారు పేర్కొన్నారు.

సీమ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు సాధించిన ఫలితాలతో సంతృప్తి పడకుండా, లక్ష్యాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న మార్చి నెల నాటికి హంద్రీనీవా ద్వారా మొత్తం 50 టీఎంసీల నీటిని విడుదల చేయాలనే బృహత్తర లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తక్షణమే చర్యలు చేపట్టాలని, పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. దీనివల్ల వేసవి కాలంలో కూడా రాయలసీమలో నీటి ఎద్దడి లేకుండా చూడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

హంద్రీనీవా విస్తరణ పనుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ సీమ ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. గతంలో పెండింగ్?లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే కాకుండా, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని వినియోగంలోకి తేవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 40 టీఎంసీల నీటి విడుదల అనేది కేవలం ఆరంభం మాత్రమేనని, సీమను సస్యశ్యామలం చేసే వరకు విశ్రమించేది లేదని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతను జోడించి ప్రాజెక్టు నిర్వహణను మరింత మెరుగుపరుస్తామని, తద్వారా రాయలసీమ దశ దిశ మారుతుందని వారు ఆకాంక్షించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.